batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

2 అక్టోబర్ 2026
శుక్రవారం

తాజా వార్తల సద్దిమూట

## మిడ్ డే మీల్స్ పెట్టించని ప్రధానోపాధ్యాయునిపై ఫిర్యాదు

- ఎల్ నీనో పరిహారం కోసం ఢిల్లీకి మంత్రి వర్గం
- కోహెడలో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు పనుల వేగిరం
- అసంపూర్తిగా ఉన్న ఈపీసీ సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం నిలిపివేత
- డిజిటల్ మీడియాకు అడ్వర్ టైసింగ్
- రాష్ట్ర క్యాబినెట్ కీలక నిర్ణయలకు ఆమోదం

2 లో



పాఠశాలలలో విద్యార్థులకు తప్పనిసరిగా మిడ్ డే మిల్స్ పెట్టించాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయునిది కానీ ఏకంగా వారం రోజులు మిడ్ డే మిల్స్ పెట్టకుండానే పెట్టినట్లుగా తప్పుడు లెక్కలు చూపెట్టి అక్రమాలకు పాల్పడ్డ ప్రధానోపాధ్యాయుని పై తగు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సదరు పాఠశాల సహోపాధ్యాయుడు ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళితే డిచ్పల్లి మండలం కమలాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్ సింగ్ గత నెల (సెప్టెంబర్) 15 నుండి 22 వరకు మిడ్ డే మీల్స్ ఏజెన్సీ ద్వారా భోజనాన్ని ప్రిపేర్ చేయించకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని తెలిపారు.

– డిచ్‌పల్లి, బతుకమ్మ



## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం బాధ్యతలు స్వీకరించారు. దాదాపు రెండు నెలల పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రసూతి సెలవులో ఉండగా, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇంచార్జి కలెక్టర్ గా విధులు నిర్వర్తించారు. సెలవు ముగిసిన మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి తిరిగి నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టారు

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ

# దసరాకు ఉద్యోగులకు రెండు డిఏలు

- ఎల్ నీనో పరిహారం కోసం ఢిల్లీకి మంత్రి వర్గం
- కోహెడ లో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు పనుల వేగిరం
- అసంపూర్తిగా ఉన్న ఈపీసీ సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం నిలిపివేత
- డిజిటల్ మీడియాకు అడ్వర్ టైసింగ్
- రాష్ట్ర క్యాబినెట్ కీలక నిర్ణయలకు ఆమోదం



2 లో

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దసరా కు శుభవార్త చెప్పనుండి..రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024 నుంచి బకాయి ఉన్న డీఏల్లో రెండు డీఏలను వెంటనే మంజూరు చేయాలని నిర్ణయించింది. ఎరియర్స్‌ను వాయిదాల్లో చెల్లిస్తారు. ఆర్థికంగా భారమైనప్పటికీ ఇటీవల ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై ఏటా రూ.2500 కోట్ల భారం పడనుంది.రాష్ట్రంలో ఎల్‌నినో కారణంగా తలెత్తిన పరిస్థితులపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత వర్షాకాలంలో దాదాపు 17 శాతం వర్షపాతం లోటు ఉంది. నిన్నటితో రుతుపవనాల కాలం కూడా ముగిసింది. దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కరువు ప్రాంతాల్లో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్‌కమిటీలో సమగ్రంగా చర్చించాలని సమావేశం నిర్ణయించింది. ఈ అంశంపై త్వరలోనే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతు సంఘాలతో పాటు వివిధ రంగాల నిపుణులతో భేటీలు ఏర్పాటు చేస్తారు.

– హైదరాబాద్, బతుకమ్మ



2 లో

## సాయంత్రం 6 దాటితే ఇసుక మొరం వాహనాలు తగలబెట్టండి

### –ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

అక్రమ మొరం, ఇసుక రవాణాపై ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి, సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత ఇసుక లేదా మొరం తరలించే వాహనాలను పెట్రోల్ పోసి తగలబెట్టాలంటూ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు స్థానికంగా తీవ్ర కలకలం రేపాయి. మండలంలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, కొందరు అక్రమార్కులు రాత్రి వేళల్లో యథేచ్ఛగా ఇసుక, మొరం తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, గ్రామాల్లో రక్షణ లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.

– మాక్లూర్, బతుకమ్మ



2 లో

## సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన

### నిజామాబాద్ విద్యుత్ శాఖ ఎస్.ఈ. రాజేశ్వర్ రావు

టీజీఎన్ పీడీసీఎల్, టీజీఆర్ఈడిసీవో, బ్యాంకుల సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) మార్గదర్శకాల మేరకు సేవా సేతు అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమం నేటి నుంచి 3వ తేది వరకురకు నిజామాబాద్‌లో నిర్వహించబడుతోందన్నారు.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ

## 724 స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ టీచర్ల సర్వీస్ రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు

నిజామాబాద్ జిల్లాలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎంలు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, స్పెషల్ టీచర్లు, వివిధ సబ్జెక్టులో బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ హోదా దక్కింది. జిల్లాలో 724 మందికి స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ సమాన హోదా కలిగిన పోస్టులకు సర్వీస్ రెగ్యులరైజేషన్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

– నిజామాబాద్, బతుకమ్మ

2 లో






2 లో

## ఉమ్మడి జిల్లాలో 13 మంది సిఐలు

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో 13 మంది సిఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్ –1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

– నిజామాబాద్ క్రైం, బతుకమ్మ

# సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన



ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సౌర విద్యుత్ వినియోగం, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు, పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎస్ఈ (ఆపరేషన్స్) రాజేశ్వర్ రావు మాట్లాడుతూ గృహ అవసరాల కోసం సౌర విద్యుత్‌ను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. టీజీఆర్ఈడీ సీవో రవీందర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను ప్రజలకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ఈ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఎస్ బిఐ డీజీఎం బిజయ కుమార్ సాహూ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలను వివరించారు. పథకం మార్గదర్శకాల ప్రకారం 3 కెడబ్ల్యూ?వరకు సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు, ఆదాయ ధృవీకరణ పత్రం అవసరం లేకుండా 2 లక్షల వరకు రుణ సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు. అలాగే పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే వివిధ ప్రయోజనాలను ప్రజలకు వివరించి, అర్హత కలిగిన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ బిఐ ఆర్ బీవో నిజామాబాద్ రీజినల్ మేనేజర్ రవికిరణ్, డీఈ ఆపరేషన్స్ ఎం.డి. ముక్తార్, డిఈ ఆపరేషన్స్ డిచ్‌పల్లి హరిచంద్, బ్యాంకర్లు, సోలార్ వెండర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలు, పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, అలాగే పర్యావరణహితమైన పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

# 724 స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ టీచర్ల సర్వీస్ రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు

నిజామాబాద్ జిల్లాలో ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టులతో పాటు ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎంలుగా పని చేస్తున్న 724 మందిని తమను రెగ్యులరైజేషన్ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారికి మొర పెట్టుకున్నారు. స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ సమాన హోదా కలిగిన పోస్టుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. మండల విద్యాశాఖాధికారులు కాంప్లెక్స్ హెచ్ ఎంల ద్వారా సర్వీస్ బుక్ లను పరిశీలించి 73 మంది ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎంలకు స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ తో సమానంగా రెగ్యులరైజేషన్ చేశారు. 178 మంది స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో రెగ్యులరైజ్ అయ్యారు. స్కూల్ అసిస్టెంట్ హిందీ క్యాడర్ లో 158 మందికి సమాన హోదా కల్పించారు. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో 32 మంది టీచర్లకు రెగ్యులరైజ్ అయ్యారు. స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ క్యాడర్ లో 51 మందికి హోదా కల్పించారు. స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ లో 54 మందికి, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ లో 20 మందికి, స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 81 మందికి, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 52 మందికి, స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ విభాగంలో 23 మందికి, స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఇద్దరికి స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ హోదా ను కల్పించారు. జిల్లాలో నెల రోజులుగా ఊరిస్తూ వచ్చిన రెగ్యులరైజేషన్ సర్వీస్ క్యాడర్ గా స్కూల్ అసిస్టెంట్లుగా ఉత్తర్వుల కోసం ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే. ఇది వరకే ఉపాధ్యాయ సంఘాలు ఈ విషయంలో జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రాలు సమర్పించాయి. గురువారం జిల్లా విద్యాశాఖాధికారి స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ లో ఉపాధ్యాయుల సర్వీస్ ను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నిజామాబాద్ పీఆర్ టీయూ అధ్యక్ష, కార్యదర్శులు శంకర్, కిషన్ లతో పాటు తెలంగాణ పీఆర్ టీయూ గౌరవధ్యక్షుడు కృపాల్ సింగ్ సోడి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వేనిగళ్ళ సురేష్ డిఈవోకు కృతజ్ఞలు తెలిపారు. ఉపాధ్యాయులు తమకు రెగ్యులరైజెషణ్ సర్వీస్ క్యాడర్ గా స్కూల్ అసిస్టెంట్లతో సమానంగా ఉత్తర్వులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మిడ్ డే మీల్స్ పెట్టించని ప్రధానోపాధ్యాయునిపై ఫిర్యాదు

ఫలితంగా విద్యార్థులు కొందరు మధ్యాహ్నం పస్తులు ఉండడం, మరికొందరు ఇండ్లలోకి వెళ్లి భోజనం చేయడం జరిగిందన్నారు. భోజనాన్ని అందించని ఏడు రోజుల కాలానికి సంబంధించి భోజనాన్ని పెట్టించినట్లు తప్పుడు రికార్డులు సృష్టించడం, బియ్యాన్ని మాయం చేయడం మరొక అధికార దుర్వినియోగం పాల్పడినట్లు తెలిపారు. మిడ్ డే మీల్స్ పెట్టకుండా పెట్టినట్లు బిల్లులు ఎలా క్లెయిమ్ చేస్తారని ప్రశ్నించినందుకు సదరు పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ పట్ల కక్షపూరితంగా వేధింపులకు పాల్పడుతున్న క్రమంలో హెడ్మాస్టర్ అనుమతితో రెండు రోజులు లీవ్ లో ఉండగా (సెప్టెంబరు 22,24) సెలవు అనుమతి తీసుకోలేదని తప్పుడు పద్ధతిలో మెమో ఇవ్వడంతో హెడ్ మాస్టర్ తనను వేధిస్తున్న విషయం తో పాటు మిడ్ డే మీల్స్ అక్రమాలపై చర్య తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారికి సదరు ఉపాధ్యాయుడు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇది ఇలా ఉండగా గత విద్యా సంవత్సరం (2025-26) ఓపెన్ స్కూల్ లో సుమారు 60 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందగా పరీక్షల సమయంలో వారి నుండి ఫీజులు కట్టించుకోకుండా పరీక్షలు రాయించకుండా 60 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు అన్యాయం చేసినట్లు కూడా ఫిర్యాదు లో పేర్కొన్నాడు. చంద్రశేఖర్ చేసిన ఫిర్యాదును జిల్లా కలెక్టర్ కు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య(ఆర్జేడి) వరంగల్ లకు కూడా పంపినట్లు ఆయన తెలిపారు.

# దసరాకు ఉద్యోగులకు రెండు డిఏలు

మంత్రిమండలిలో తీసుకున్న నిర్ణయాలపై మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియాకు వెల్లడించారు.ఎల్‌నినో పరిస్థితులు, చేపట్టాల్సిన ఉపశమన చర్యలపై అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. కరువు మండలాల ప్రకటనతో పాటు రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రివర్గం విజ్ఞప్తి చేసింది. ఆ మేరకు మంత్రుల బృందం తొందరలోనే ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను నివేదించాలని మంత్రిమండలి నిర్ణయించింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లకు తగిన ఏర్పాట్లు చేయాలి. త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి. ఈ సీజన్‌లో దాదాపు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని పౌర సరఫరాల విభాగం అంచనా వేసింది. కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం. ఎల్‌నినో పరిస్థితులతో నేపథ్యంలో రాష్ట్రంలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో సాధారణంగా ఒక్క రోజుకు 15,000 మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా.. ఈ సీజన్‌లో అది రికార్డు స్థాయిలో 19,892 మెగావాట్ల పీక్ డిమాండ్‌కు చేరింది. గత ఏడాది మొత్తంలో 16,613 మెగావాట్ల గరిష్ఠ వినియోగం నమోదైంది. విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, తగినంత విద్యుత్తు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్తు కోత లేకుండా సరఫరా చేసేందుకు అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవాలని, డిమాండ్ మేరకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. దాదాపు 7,800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లు నెలకొల్పేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో 3,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తు, 4,000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్, 800 మెగావాట్ల పవన విద్యుత్తు యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలపై మంత్రివర్గం చర్చించింది. కేంద్ర నిబంధనల మేరకు బిడ్డింగ్ విధానంలో ఈ ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకుంది. పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే ఈ మార్కెట్ ఏర్పాటు చేయాలని సూచించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పున: సమీక్షించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈపీసీ విధానంలో చేపట్టిన ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉంటే రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా 10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టులను నిలిపివేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తెలంగాణలో డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్‌కు ప్రత్యేక పాలసీ అమలు చేసే ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది. కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ రూపొందించిన డిజిటల్ అడ్వర్టైజ్‌మెంట్ పాలసీకి అనుగుణంగా రాష్ట్రంలో ఈ పాలసీ రూపొందించారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ పోస్టుతో పాటు మరో నలుగురు గ్రూప్ 1 అధికారులను కూడా ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పని చేసేందుకు నియమించాలని మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కమ్మర్‌పల్లి, బతుకమ్మ : మండలంలోని కోనాసముందర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ బాపురెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ సంజీవ్ యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.గ్రేడ్--ఏ రకానికి రూ.2,461, కామన్ రకానికి రూ.2,441 మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు ధాన్యంలో తేమ శాతం 17 శాతానికి మించకుండా చూసుకోవాలని కోరారు.కార్యక్రమంలో జైడి శ్రీనివాస్, సర్పంచ్ సంధ్య రాజశేఖర్, ఉపసర్పంచ్ కట్ట రాజ్‌కుమార్, ధర్పల్లి రాకేష్, జీవన్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఎబివిపి ఇందూర్ నగర నూతన కమిటీ ఎన్నిక

ఇందూర్, బతుకమ్మ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఇందూర్ నగర అధ్యక్షుడిగా వెంకటకృష్ణ, నగర కార్యదర్శిగా నితిన్‌తో పాటు 30 మంది కార్యకర్తలతో నూతన నగర కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ విభాగ్ ప్రముఖ్ రేంజర్ల నరేష్ మాట్లాడుతూ ఏబీవీపీ చరిత్ర, విద్యార్థుల పాత్ర, దేశ నిర్మాణంలో యువత బాధ్యత గురించి వివరించారు. ఏబీవీపీ కార్యకలాపాలు 1948లో ప్రారంభమై,9 జూలై 1949న సంస్థగా అధికారికంగా నమోదు చేయబడినట్లు సంస్థ అధికారిక చరిత్రలో పేర్కొనబడిందని ఆయన వివరించారు. విద్యార్థులు కేవలం భవిష్యత్ పౌరులు మాత్రమే కాకుండా, వర్తమానంలోనే సమాజంపై బాధ్యత కలిగిన శక్తిగా ఎదగాలని ఆయన సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితాన్ని ఉదాహరణగా తీసుకుంటూ ఆయన తన జీవితంలో అనేక సామాజిక వివక్షలు, అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించారని నరేష్ వివరించారు. భగత్‌సింగ్ దేశభక్తి, ధైర్యం ,త్యాగం గురించి ప్రస్తావిస్తూ, దేశం కోసం పనిచేయాలనే సంకల్పాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని అన్నారు. నూతన బాధ్యతలను స్వీకరించిన కార్యకర్తలు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తామని తెలిపారు.




### సాయంత్రం 6 దాటితే ఇసుక మొరం వాహనాలు

## తగలబెట్టండి

పగటిపూట అనుమతులు ఉన్న సమయాల్లో మాత్రమే రవాణా జరగాలని, చీకటి పడ్డాక రోడ్లపైకి వచ్చే అక్రమ వాహనాలను ప్రజలే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మాక్లూర్ మండల వ్యాప్తంగా గుట్టలను తవ్వేసి అక్రమంగా మొరం కొన్నేళ్లుగా తరలిస్తున్న అధికారులు మాత్రం అవేమీ పట్టనట్టుగా వ్యవహరించడంతో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వాహనాలకు నిప్పు పెట్టండి అనే ఘాటైన వాక్యాలు చేశారని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యాఖ్యలపై వాహన దారులు, రవాణా రంగ ప్రముఖుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరైనది కాదని కొందరు అంటుండగా, అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఇలాంటి కఠిన నిర్ణయాలు అవసరమని స్థానికులు మద్దతు తెలుపుతున్నారు.

### ఉమ్మడి జిల్లాలో

## 13 మంది సిఐలు

నిజామాబాద్ నగర 1వ టౌన్ ఎస్ హెచ్ వోగా పని చేస్తున్న రఘుపతిని హైదరాబాద్ ఐజీ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో నిజామాబాద్ నార్త్ రూరల్ సర్కిల్ సిఐ శ్రీనివాస్ ను పోస్టింగ్ ఇచ్చారు. నిజామాబాద్ నగర సర్కిల్ సిఐగా పని చేస్తున్న శ్రీనివాస్ రాజ్ ను సీఎస్ బీకి బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఆర్మూర్ పీఎస్ ఎస్ హెచ్ వో సత్యనారాయణను నియమించారు. సౌత్ రూరల్ సర్కిల్ సిఐ సురేష్ కుమార్ ను పీసీఆర్ కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ధర్పల్లి సర్కిల్ సిఐ బొడ్డు బిక్షపతిని నియమించారు. వీఆర్ లో ఉన్న చింతలతాడెం శ్రీనివాస్ ను నిజామాబాద్ నార్త్ రూరల్ సర్కిల్ సిఐగా నియమించారు. సీఎస్ బీలో ఉన్న కార్నె శ్రీధర్ రెడ్డిని రూరల్ పీఎస్ కు అటాచ్ చేశారు. మహిళా పీఎస్ సిఐగా ఉన్న శ్రీలతను హైదరాబాద్ ఐజీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వోగా ఉన్న పబ్బ ప్రసాద్ ను మహిళా పోలీస్ స్టేషన్ కు ట్రాన్స్ ఫర్ చేశారు. సీఎస్ బీలో ఉన్న గుమ్మడి మల్లేష్ ను ట్రాఫిక్ పీఎస్ ఎస్ హెచ్ వోగా నియమించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ బోర్డులో ఓడిపై ఉన్న గుండు శ్రీకాంత్ గౌడ్ ను ఆర్మూర్ పీఎస్ ఎస్ హెచ్ వోగా నియమించారు.

## వ్యవసాయ కూలీలకు ఉపాధి పెంపు కోసం కేంద్రం రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి

### ఏఐపీకెఎంఎస్ అధ్యక్షులు ఎం. కృష్ణ, ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ

సిరికొండ, బతుకమ్మ :ఎల్‌నినో ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పడ్డ కరువు పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రూ.2 లక్షల కోట్లు అదనంగా కేటాయించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం (ఏఐపీకెఎంఎస్) అధ్యక్షులు ఎం. కృష్ణ, ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్ చేశారు.గురువారం వారు బతుకమ్మతో మాట్లాడుతూ, కరువు పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. పని కోరుతున్న ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఈ క్రింది డిమాండ్లను వారు కేంద్రం ముందు ఉంచారు.ఉపాధి హామీ పనులకు కేంద్ర ప్రభుత్వం అదనంగా రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి.పని కోరిన ప్రతి గ్రామీణ కార్మికుడికి ఉపాధి కల్పించాలి.సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలి. ఉపాధి హామీ కూలీని రోజుకు రూ.700కు పెంచాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో 150 రోజుల ఉపాధి కల్పించాలి.రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీని రోజుకు రూ.600కు పెంచాలి.ఇందిరమ్మ భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.12,000 వెంటనే అమలు చేయాలి.ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా చేపట్టే నిరసన కార్యక్రమాల్లో ఏఐపీకెఎంఎస్ పాల్గొంటుందని వారు తెలిపారు. వ్యవసాయ కార్మికుల సమస్యలపై జరిగే ఈ ఆందోళనలను జయప్రదం చేయాలని, అక్టోబర్ 2న వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# దళిత సమాజానికి బీజేపీని దూరం చేయాలని కుట్ర జరుగుతుంది

### వివాదాస్పద పుస్తకం రాసిన హమారా ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలి బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.ఆర్. శివప్రసాద్







నిజామాబాద్ అర్బన్ బతుకమ్మ:భారతీయ జనతాపార్టీ ఎల్లప్పుడూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను ప్రపంచ మేధావిగా గౌరవిస్తుంది.హమారా ప్రసాద్ అనే వ్యక్తి రాసిన పుస్తకాన్ని బీజేపీ కి ఆపాదించడం అత్యంత శోచనీయంఅని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.ఆర్. శివప్రసాద్ అన్నారు. గురువారంబీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతులపురుషోత్తం, ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.ఆర్.శివప్రసాద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ ఏనాడూ బాబాసాహెబ్ సిద్ధాంతాలకువ్యతిరేకంగా పనిచేయదు. వివాదాస్పద పుస్తకం రాసిన ఆ వ్యక్తిపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలన్నారు. కొందరు వ్యక్తులు తెరవెనుక ఉండి బీజేపీని బద్నాం చేయడానికిఇలాంటి వివాదాలు సృష్టిస్తున్నారు అని తెలిపారు. దళిత సమాజానికి బీజేపీ ని దూరం చేయాలని, హిందూ సమాజంలో చీలికలు తీసుకురావాలని వారుపన్నుతున్న కుట్రలను బీజేపీ ఎప్పటికీ సాగనివ్వదు అన్నారు. అంబేడ్కర్ రచించినరాజ్యాంగం వల్లనే ఈరోజు ఒక సామాన్య చాయ్‌వాలా, ఓ బీసీ బిడ్డ అయిన నరేంద్ర మోదీ దేశానికి ప్రధానమంత్రి కాగలిగారన్నారు. ప్రధానిమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అంబేడ్కర్ నడయాడిన పవిత్ర ప్రదేశాల ను పంచతీర్థాలు గా అభివృద్ధి చేస్తోంది. బాబాసాహెబ్ అంబేడ్కర్ ఏ ఒక్క వర్గానికోపరిమితమైన వ్యక్తి కాదు,ఆయన దేశ ప్రజలందరి ఆస్తిఅని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శులు గుంజలి నాగభూషణ్,పులి యుగంధర్, ఉపాధ్యక్షులు ఎడ్ల బాలకృష్ణ, మురళీకృష్ణ, దయ ప్రవీణ్,జిల్లా కోశాధికారి పవర్ సాయినాథ్, కార్యదర్శులు రాహుల్, అఖిలేష్, బుడ్డా సృజన్, శ్రీనివాస్, శంకర్, కార్యవర్గ సభ్యులు సతీష్,జి. శ్రీనివాస్, మహేందర్, అవినాష్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో అందరు భాగస్వాములు కావాలి

### మున్సిపల్ ఛైర్మన్ బొదిరే నాగమణి స్వామి

భీమ్ గల్, బతుకమ్మ :వనమహోత్సవం కార్యక్ర మం ద్వారా పట్టణంలో పచ్చదనం పెం పొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ ఛైర్మన్ బొదిరే నాగమణి స్వామి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం పట్టణం లోని వార్డులల్లో ఇంటింటికి మొక్కల పంపిణి కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను పంపిణి చేసి మాట్లాడారు.ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణలో కనీసం ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలని కోరారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి పెంచినప్పుడే వనమహో త్సవ కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు.పండ్ల, పూల మొక్కలను ఇంటింటికీ అందించడం వల్ల ప్రజల్లో మొక్కల పెంపకంపై మరింత అవగాహన కలుగుతుందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమ హోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో గురువారం ఒకటి నుంచి ఆరో వార్డు వరకు ఇం టింటికి పండ్ల, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఆయా వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఛైర్మన్ తో పాటు ఆయా వార్డ్ ల కౌన్సిలర్లు మొక్కలు పంపిణి చేశా రు. ఇందులో భాగంగా ఒకటో వార్డు కౌన్సిలర్ ఆరేపల్లి శ్రీజ నాగేంద్రబాబు, రెండో వార్డు కుశలత అనంతరావు, మూడో వార్డు తోట సతీష్, నాలుగో వార్డు గున్నాల బాలలక్ష్మి, ఐదో వార్డు



బోదిరే లావణ్య నర్సయ్యలు మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

భీమ్ గల్, బతుకమ్మ మండలం బాబాపూర్ గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులకు కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులో తీసుకురావడం జరిగిందన్నారు. రైతులు వరి ధాన్యాన్ని చక్కగా ఆరబెట్టి తప్పా, తాలు లేకుండా ఐకెపి కొనుగోలు కేంద్రానికి



తీసుకురావాలని ఆయన కోరారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు మహిళా సంఘాలకు వ్యవసాయ అధికారులకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సమీర్, వ్యవసాయ అధికారి లావణ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్, ఏఎంసీ డైరెక్టర్ చిన్న రెడ్డి, ఐకెపీ సీ సీ లు శ్రీనివాస్, గంగాధర్ వి. ఓ మహిళలు, విఓఏలు,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల జీవో 6 అమలకైఉద్యమించండి.

### టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె రాజేశ్వర్.

భీమ్ గల్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 6 జీ. ఓ ను వెంటనే అన్ని రంగాల కార్మికులకు వర్తింపచేయాలని టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. రాజేశ్వర్ డిమాండ్ చేశారు. భీమ్ గల్ మున్సిపల్ కార్యాలయం ముందు గురువారం కరపత్రాన్ని విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026 జూన్ ఒకటో తారీకు నుంచి అమలు చేయాలని విడుదల చేసి కోటి మంది పైగా కార్మికులకు లబ్ధి పొందుతున్నారని ప్రకటించడం, ఈ ప్రకటనలు కాగితాలకే పరిమితమైందని ఆయన ఆరోపించారు, ఆనాటి కెసిఆర్ నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు పారిశ్రామికవేతలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు తప్ప సంపదకి సృష్టికర్తలైన కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు జీవోలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు, రాష్ట్ర ప్రభుత్వం 6 జీవో అమలు చేయాలని ఈనెల 25 నుంచి 30 వరకు అన్ని రంగాల కార్మికుల వద్ద ఆందోళనలో నిర్వహించాలని ప్రదర్శనలు జరపాలని టి యు సి ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ మేరకు ఈ ఆందోళనలో అన్ని రంగాల కార్మికుల భాగస్వాములు కావాలని ఆయన కోరారు, కనీస వేతనాల జీవోలో జోన్స్ గా విభజించటం గత జీవోలలో అన్నిటిని జోన్స్ లేవు కానీ నేటి జీవోలలో జోన్స్ గా నిర్ధారించడం సరి అయింది కాదన్నారు. దీనివలన కార్మికులు తీవ్ర నష్టం జరుగుతుందని వారన్నారు. కార్మిక వర్గం అప్పు చేసి పప్పుకూడు తినవలసిన స్థితి ఈ జీవోల వల్ల కల్గినదన్నారు. ముఖ్యంగా పట్టణ కార్మికుడికైనా గ్రామీణ, మున్సిపాలిటీ, కార్మికుల కైనా సరుకుల ధరలు ఒకే రకంగా ఉంటాయని వారు అన్నారు, కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం అన్ని రంగాల కార్మికులకు ఎటువంటి మినహాయింపు లేకుండా అమలు చేసి



కార్మికులను కార్మిక కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా జరిగే దశల వారి ఆందోళనలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జీవో అమలు కోసం ప్రభుత్వంపైఒత్తిడి చేయాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఒంకార్, మనోహర్, లక్ష్మి, పోషాని, మహేందర్, కిషన్, చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కాకతీయ విద్యార్థుల సత్తా




ఇందూర్, బతుకమ్మ : ఈ నెల 27న తెలంగాణ జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండలో నిర్వహించిన షోటోకన్ 11వ తెలంగాణ రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ పోటీల్లో కాకతీయ విద్యాసంస్థలకు చెందిన 10 మంది విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. అలాగే వారియర్స్ కప్‌ను కాకతీయ విద్యార్థులు సొంతం చేసుకున్నారు. అండర్ 14 విభాగంలో కటా, కుమిటేలో ప్రథమ స్థానాలు సాధించగా, బి. హర్షిత కుమిటేలో ద్వితీయ స్థానం, కటాలో తృతీయ స్థానం సాధించింది. బి.హితజ్ఞ కటాలో తృతీయ స్థానం సాధించింది. అండర్ -13 విభాగంలో జి. శ్రీకరి కటాలో ప్రథమ, కుమిటేలో ద్వితీయ స్థానం సాధించగా, ఐశ్వర్య కటాలో తృతీయ స్థానం సాధించింది. అండర్ -12 విభాగంలో షీమా నాజ్ కుమిటేలో ద్వితీయ, కటాలో తృతీయ స్థానం సాధించింది. ఎ. రిషిక, జి. హరిప్రియ, కె. వైష్ణవి, ఆరాధ్య కటా విభాగంలో తృతీయ స్థానాలు సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ ఎం. బ్రాహ్మిణి అభినందించి, విజేతలకు బహుమతులు అందజేశారు

# 5వ రోజుకు చేరిన కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర



డిచ్ పల్లి, బతుకమ్మ : బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,ఆ హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం 5వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి సుద్దపల్లి, వెస్లీ నగర్, మెంట్రాజ్ పల్లి చౌరస్తా, గన్యతాండ, బాల్ నగర్, మాదాపూర్ చౌరస్తా, సికింద్రాబాద్, పడకల్ తండా, పడకల్, మనోహ రాబాద్, జక్రాన్ పల్లి, అర్గుల్ వరకు సైకిల్ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా దినేష్ కులాచారి మాట్లాడుతూ షరతులు లేకుండా రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని,కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపజేయాలని,అన్ని రకాల వడ్లకు బోనస్ అందించడంతో పాటు,మేనిఫెస్టోలో పేర్కొన్న 10 రకాల పంట లకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12000 ఆర్థిక సాయం అందించాల ని,పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయాలని, నిజామాబాద్ నగ^రం లో జాతీ య పసుపు బోర్డు కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ (బోధన్), ముత్యంపేట్ చక్కెర కర్మాగారాలను తెరిపించాలని,రైతు ఉత్పత్తి దా రుల సంఘాలకు (ఎఫ్ పీవో) తగిన ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిం చాలన్నారు. ఈ సైకిల్ యాత్ర కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పాటు కూరి తిరుపతిరెడ్డి, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్, ఓం సింగ్ నాయక్, కర్క గంగారెడ్డి, ఆనంత్ రెడ్డి, వెల్మ గంగారెడ్డి, కన్నెపిల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2,50,000 సీఎం సహాయ నిధి ఎల్ఓసీ అందజేత



భీమ్ గల్, బతుకమ్మ :మండల కేంద్రంలోని ఎస్సీ వాడకు చెందిన పత్రి బాలయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరగా వైద్యం కోసం అయ్యే ఖర్చుకు గాను రూ. 2లక్షల 50వేల ఎల్ ఓ సీని కానిస్టెన్సీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మంజూరు చేయిం చారు. వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించ డంతో, వైద్య ఖర్చుల కోసం బాల్కొండ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారిని కుటుంబ సభ్యులు సంప్రదిం చారు. బాలయ్య అనారోగ్యం గురించి, ఆయన ఆర్థిక పరిస్థితిని గురించి స్థానిక కాంగ్రెస్ నాయకులు సునీల్ కుమార్ కు వివరించగా, స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎం ఆర్ ఎఫ్ ) ద్వారా రూ.2,50,000 విలువైన ఎల్ ఓ సీ (లెటర్ అఫ్ క్రెడిట్ ) మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజేశారు.ఆపద సమయంలో అండగా నిలిచి వైద్య సహాయం అందించిన ముత్యాల సునీల్ కుమార్ కు, వారి కుటుంబ సభ్యులకు భాదిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

బతుకమ్మ

2 అక్టోబర్ 2026 శుక్రవారం

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మాక్లూర్, బతుకమ్మ : మాక్లూర్ మండలంలోని మాక్లుర్ ,ముల్లంగి, బొంకన్ పల్లి,గొట్టుముక్కల,చిక్లి,కొత్తపల్లి,గుంజిలి గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక సహకార సంఘ చైర్మన్ భూరోల్ల అశోక్,సర్పంచ్ భూమన్న,ఉప సర్పంచ్ సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సకల సదుపాయాలు ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలులో దళారులను నమ్మి మోసపోకూడదని సూచించారు. రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని బోనస్ పొందగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో . ప్రాథమిక సహకార సంఘ చైర్మన్ అశోక్,సర్పంచ్ భూమన్న,ఉప సర్పంచ్ సతీష్,ఏఈఓ నరేష్,సిబ్బంది అఖిల్,విజయ్ ,నవిన్,రైతులు భజెంగం,శ్రీధర్,బోజన్న తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నందిపేట్ బతుకమ్మ.నందిపేట్ మండలంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది. అనంతరం మండల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీలో లక్కంపల్లి సెజ్ భూముల్లో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఇందుకు స్పందనగా బుధవారం రోజున ప్రభుత్వ ం సలహాదారుడు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధికారులు సెజ్ కు చేరుకొని ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.ఈ ఫ్యాక్టరీ ఏర్పాటైతే నిర్మల్, నిజామాబాద్ జిల్లాల రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. అలాగే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అని తెలియజేయడం జరిగింది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లోనందిపేట్ మండలబిజెపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని రుద్రూర్, అంబం(ఆర్), సిద్దాపూర్ గ్రామాలల్లో ఐకేపి ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా ప్రారంభించారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ నిస్సార్, ఏపిఎం బస్వంత్ రావు, సీసీ గంగారాం, విఠల్ , ఏఓ సాయికృష్ణ, ఏఈఓ వెంకటేష్, విఓ అధ్యక్షురాలు జ్యోతి, కోశాధికారి లక్ష్మి , విఓఏలు కమల , సావిత్రి, లావణ్య , స్వరూప, లావణ్య, సాయిబాబా, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్దుల సంక్షేమాలపై అవహాగన ర్యాలీ





### అవగాహన ర్యాలీని ప్రారంభించిన డీఎల్ సీఏ నీలిమా

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : వయో వృద్దుల సంక్షేమాలపై అవగాహన ర్యాలీని డీఎల్ సీఏ సెక్రెటరీ నీలిమా గురువారం జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ కంఠేశ్వర్ నుంచి ప్రారంభమై రిలియన్స్ చౌరస్తా నుండి ఎస్ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నిజామాబాద్ వరకు వయో వృద్దుల సంక్షేమాలపై అవహాగన ర్యాలి నిర్వహించారు. అనంతరం కేసీఆర్ కాలనీ లోని ఎస్ఎస్?కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిజామాబాద్ జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల, వయో వృద్దుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి-సెర్ప్ శాఖల ఆద్వర్యంలో అంతర్జతీయ వయో వృద్దుల దినోత్సవము వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కూరగాయల ఉమారాణి, డీఎల్ సీఏ సెక్రెటరీ నీలిమా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలో గల పలు గ్రామాలలో వయో వృద్దుల ఆరోగ్య పరిరక్షణకై సూచనలు, తల్లిదండ్రుల వయో వృద్దుల పోషణ, సంక్షేమ చట్టం పై, సైబర్ క్రైం మోసాలపై అవగాహన కల్పించి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వయోవృద్దులను, వయోవృద్ధుల సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్న వ్యక్తులు, సంస్థలు, సంఘాలను, స్వచ్ఛంద సంస్థలను, వసతి గృహ నిర్వాహకులను జిల్లా స్థాయిలో సన్మానించారు.తదుపరి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి-సెర్ప్ శాఖల ఆద్వర్యంలో జిల్లాలోని ప్రతీ మండలాలలో గల వృద్ధ మహిళా సంఘ సభ్యులను ముఖ్య అతితులచే సన్మానించారు. ఈ కార్యక్రమములో జిల్లా సంక్షేమ అధికారిణి సౌందర్య, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ మురళి కృష్ణ, జిల్లా సమాఖ్య అధ్యక్షులు హేమలత, ఏపీఎం ప్రసాద్, సైబర్ క్రైం శాఖ శ్రీనివాస్, ఆయుష్ శాఖ తిరుపతి, జిల్లా స్థాయి సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు ఆంజనేయులు, మాయావార్ రాజేశ్వర్, నారాయణ రెడ్డి, ఫయాజుద్దీన్, వాసవి క్లబ్ రవి, గుజ్జ రాజేశ్వరి, జిల్లాలో గల సీనియర్ సిటిజన్ ఫోరమ్స్/ అసోసియేషన్స్/ ట్రస్టులు/ ఫౌండేషన్స్ అధ్యక్షులు, కార్యదర్శులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు, జిల్లాలో గల వృద్ధ మహిళా సంఘ సభ్యులు ఈ కార్యక్రమములో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్.ఐ.ఆర్ నోటీసులకు ఆన్ లైన్ ద్వారా ధృవీకరణ పత్రాలు అందించవచ్చు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు వ్యక్తిగతంగా బీ.ఎల్.ఓలను నేరుగా కలువకుండా, ఆన్ లైన్ లో, ఈ-మెయిల్, వాట్సప్ ల ద్వారా కూడా సంబంధిత ధృవీకరణ పత్రాలను పంపవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతి గురించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. మ్యాపింగ్ జరగని వారికి, పేరు, ఇతర వివరాలలో వ్యత్యాసం కలిగి ఉన్న వారికి ఎస్ఐఆర్ లో భాగంగా జారీ చేసిన నోటీసులకు సంబంధించి విచారణ పక్కాగా జరపాలన్నారు. అనర్హులుగా ఉన్నట్లు నిర్ధారణ అయితే, అలాంటి వారికి స్పీకింగ్ ఆర్డర్స్ ద్వారా తెలియజేయాలని అన్నారు. ఇంకనూ ఎవరికైనా నోటీసులు జారీ కాకపోతే వెంటనే నోటీసులు అందజేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్ పురోగతి గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో ఇంకనూ 6106 మందికి నోటీసులు అందించాల్సి ఉందన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో 3865 నోటీసులు పెండింగ్ లో ఉన్నాయని, ఆర్మూర్ లో 1631, బోధన్ లో 16, బాన్సువాడ సెగ్మెంట్ లో 437, బాల్కొండ నియోజకవర్గంలో 157 నోటీసులు ఇంకనూ అందించాల్సి ఉందని తెలిపారు. వీరిలో అత్యధిక మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళడం, ఓటరు జాబితాలో పొందుపరచిన చిరునామాలలో ఉండకపోవడం వంటి కారణాల వల్ల నోటీసులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. బీ.ఎల్.ఓలను క్షేత్రస్థాయిలో వారి ఇళ్ళకు పదేపదే పంపిస్తూ నోటీసులు అందించే ప్రయత్నం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పురోగతి గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం తెలియజేస్తున్నామని, ఈ.ఆర్.ఓ.ఏ.ఈ.ఆర్.ఓల కార్యాలయాల నోటీసు బోర్డులలో కూడా సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కాగా, ఇప్పటికే నోటీసులు అందుకున్న ఓటర్లు బీ.ఎల్.ఓలను నేరుగా కలిసే అవకాశం లేనట్లైతే ఆన్ లైన్ ద్వారా వాట్సప్,?ఈ-మెయిల్ ద్వారా సంప్రదించి ధృవీకరణ పత్రాలు పంపవచ్చని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలని, హియరింగ్ ను పారదర్శకంగా నిర్వహిస్తూ నిర్ణీత గడువు లోపు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు పాల్గొన్నారు.

# బీజేపీకి తొత్తుగా ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ రాజీనామా చేయాలి

### వామపక్షాల డిమాండ్




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి దేశ వ్యాప్తంగా తొలగించిన 13 కోట్ల ఓట్లను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టాయి. ఎన్‌టీఆర్ చౌరస్తా నుంచి కోర్టు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఓట్ల చోరీకి పాల్పడుతున్న మోడీ గద్దెదిగాలని, జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలనీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్.. కేంద్రంలోని అధికారంలోని ఉన్న బీజేపీని రాష్ట్రాల్లో అధికారం తీసుకొచ్చేందుకు వారి ఎత్తుగడను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో 90 లక్షల ఓట్లను తొలగించారని, వీరిలో అత్యధికంగా బలైన వారిలో వలస కూలీలుగా ఉన్న కార్మికవర్గంతో పాటు గ్రామీణ ప్రాంతంలో అట్టడుగువర్గాల ఓట్లు తొలగిస్తున్నారని అన్నారు. చిన్నచిన్న పేరు మార్పుల పేరుతో పెద్ద ఎత్తున ఓట్లు తొలగిస్తున్నారని మండిపడ్డారు. 18 ఏండ్ల వయస్సు నిండిన వారికి ఓటు హక్కు కల్పించాల్సింది పోయి.. బీజేపీకి తొత్తుగా మారిన ఎన్నికల కమిషన్‌ను పునసమీక్షించాలని, జ్ఞానేష్‌కుమార్‌ను తక్షణం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజలు తమ నాయకులను ఎన్నుకోవాల్సింది పోయి నాయకులు తమను ఎన్నుకోవటానికి ఎవరిని ఉంచాలని నిర్ణయించుకోవటం రాజ్యాంగ విరుద్ధమని అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటు హక్కును కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని భారత ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ ను ప్రభుత్వం తొలగించని యెడల నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అధ్యక్షత వహించగా.. సీపీఐ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, లిబరేషన్ జిల్లా, ఆర్ఎస్‌పీ కార్యదర్శులు సుధాకర్, వనమాల కృష్ణ, ఖాజాబాయ్, కటారి రాములు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకరాములు, శంకర్ గౌడ్ వేషాల గంగాధర్ సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు సుధాకర్ వెంకట్ గణేష్ ఆర్ఎస్పీ నాయకులు నరేష్ లిబరేషన్ నాయకులు రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఏర్గట్ల గ్రామ విశ్వబ్రాహ్మణ యువకునీ

# సామాజిక సందేశం అద్భుత సృజనాత్మకత

### వెల్డింగ్ వర్క్ వ్యర్థ ఇనుప ముక్కలతో సామాజిక సందేశం

ఏర్గట్ల,బతుకమ్మ: మండల కేంద్రానికి చెందిన విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన రాజారపు సతీష్ శ్రీ బాలాజీ వెల్డింగ్ వర్క్స్ షాపు నడుపుతూ తన యొక్క జీవనాన్నీ కొనసాగిస్తున్నాడు.రాజారపు సతీష్ తాను చేస్తున్న పనిలోని ఇనుప వ్యర్థాలు (స్క్రాప్ మెటీరియల్) ఉపయోగించి ఏదైనా ఒక అద్భుతమైన కళాఖండాన్ని రూపొందించాలనే పట్టుదలతో సమాజాన్ని యువతను పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల ( డ్రగ్స్) మహమ్మారికి వ్యతిరేకంగా "హాశ్ చీూ ఋా ఐ=ఖ+ూ" అనే శక్తివంతమైన సందేశాన్ని ఇచ్చేలా ఈ ప్రయోగాన్ని చేపట్టిన రాజారపు సతీష్ స్వయంగా తాను వెల్డింగ్ వర్క్ చేస్తున్న ఇనుప వ్యర్థాలతో డ్రగ్స్ బారిన పడిన మనిషి ఏ విధంగా కుంగిపోతాడో తెలిపేలా ఒక మనిషి ఆకారాన్ని తాను చేస్తున్న వెల్డింగ్ వర్క్ నైపుణ్యంతో మలిచిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది.ఇట్టి సందర్భం లో రాజారపు సతీష్ బతకమ్మతో మాట్లాడుతూ వెల్డింగ్ వర్క్ఇనుప వ్యర్థాలతో గతంలో నేను తయారు చేసిన అద్భుతమైన కళాకాండలను నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్,ఏర్గట్ల స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలకు,ఏర్గట్ల పోలీస్ స్టేషన్,ఏర్గట్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు అందజేసి వారిచే ప్రశంసలు కూడ అందుకోవడం జరిగిందని తెలిపారు.ఏర్గట్ల గ్రామ విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన రాజారపు సతీష్ తన యొక్క కుటుంబ జీవనోపాధికి వెల్డింగ్ వర్క్ చేస్తూనే ఇనుప వ్యర్థాలతో సామూహిక సందేశం, సమాజానికి మేలు చేసే ఇలాంటి సందేశాన్ని ఇవ్వడంపై ఏర్గట్ల మండల ప్రజలు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ శభాష్ సతీష్,అంటూ ప్రశంసలు వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఇంకా ఇలాంటి కళాకాండాలను వెల్డింగ్ వర్క్ ఇనుప వ్యర్థాలతో తయారు చేసి రాష్ట్రంలోనే ఏర్గట్ల గ్రామానికి పేరు తేవాలని విశ్వబ్రాహ్మణ కుల సభ్యులు గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.








రుద్రూర్, బతుకమ్మ : పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నాయకురాలు, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అని జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ ఎన్. వేణుమాధవ్ సూచించారు. రుద్రూర్ మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ ఎన్. వేణుమాధవ్, బాన్సువాడ నియోజకవర్గం నాయకులు షేక్ మతీన్ లు మాట్లాడుతూ.. పేద ప్రజల అభివృద్ధే కవిత ధ్యేయమని అన్నారు. విద్య, వైద్యం, సామాజిక న్యాయం కొరకు కవిత పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామాన జెండా కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాలు చేపడతామన్నారు. యువకులకు ఉపాధి అవకాశాలు, బడుగు బలహీనవర్గాలకు సముచిత న్యాయం, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ లు నినాదంగా కవిత పోరాటాలు చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కవితకు మద్దతుగా నిలిచి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ సమావేశంలో బోధన్ నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు షేరు పటేల్, యువ నాయకులు అవాద్ బీన్ అబ్దుల్లా, రుద్రూర్ మండల నాయకులు వైభవ్, సమీర్, సోను, రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ,గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### ఐకెపి,ఎపిఎం,కుంట గంగాధర్

బతుకమ్మ,ఏర్గట్ల:రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం రోజున ఏర్గట్ల మండలపరిధిలో తోర్తి, నాగేంద్ర నగర్,గుమ్మిర్యాల గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ ల చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించినట్లు ఏర్గట్ల ఐకెపి,ఎపిఎం,కుంట గంగాధర్ వెల్లడించారు. ఇట్టి సందర్భంలో ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ మాట్లాడుతూ గ్రామాల్లోనిరైతులెవరు ప్రైవేటు వ్యక్తులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని ప్రస్తుతం మన మండలంలో పరిధాన్యం కోతకు రాలేదని పంట పొట్ట దశలో ఉందని అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో లాంఛనంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాలుకు 2461/ రూపాయల మద్దతు ధర సాధారణ రకం పరిధాన్యానికి 2441/ రూపాయల





మద్దతు ధర అందించడం జరుగుతుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో తోర్తి గ్రామ సర్పంచ్ కౌడ భూమేష్, ఉప సర్పంచ్ సుమన్ గౌడ్,మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు,దొం చంద గ్రామ ఉప సర్పంచ్ ఆసిరెడ్డి హనుమంత్ రెడ్డి,నాగేంద్ర నగర్ సర్పంచ్ సందే రంజిత్,ఉప సర్పంచ్ షేక్ జాకీర్,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఏర్రాజి హరీష్,గుమ్మిర్యాల సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్,ఉప సర్పంచ్ జైడి కిషోర్,ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ళ శివ కుమార్,ఏర్గట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దానం గంగా మోహన్,తొర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహేష్,గుమ్మి ర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటిపల్లి రఘుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ గడ్డం లింగారెడ్డి, సామ్సన్,ఏపీఎం కుంట గంగాధర్,ఏఈఓ మనిషా,ఐకెపి సీసీ రవికుమార్, పంచాయితీ కార్యదర్శి రాహుల్,రామకృష్ణ,వివో అధ్యక్షులు భాగ్యలక్ష్మి, భాగ్య,గ్రామ రైతులు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## తాళ్ల రాంపూర్ గ్రామ ఇందిరమ్మ కాలనీకి

## కరెంటు పోళ్ళు మంజూరు

### ముత్యాల సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ కాలనీ వాసులు



ఏర్గట్ల,బతుకమ్మ: తాళ్ల రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ కాలనీ వాసులకు కరెంటు స్తంభాలు అవసరం ఉన్న విషయాన్ని కాలనీ వాసులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే తాళ్లా రాంపూర్ గ్రామ ఇందిరమ్మ కాలనీకి కరెంటు పోల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఇట్టి కరెంటు స్తంభాల పనులకు బాల్కొండ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుఆడెం గంగ ప్రసాద్, ఏర్గట్ల మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ దేవారెడ్డి, తాళ్లరాంపూర్ ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్, ఏర్గట్ల ఏఈ సురేష్, కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది.ఇట్టి కరెంటు పోళ్ళు మంజూరుకు కృషిచేసిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు తాళ్లరాంపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఇందిరమ్మ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.కార్యక్రమంలో దోశీచంద,తాళ్ల రాంపూర్,గ్రామ కరెంటు లైన్ మెన్లు సుందరయ్య,రాజేశ్వర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ ప్రాధాన్యత

### మాట ఇచ్చిన 15 రోజుల్లో సీసీ రోడ్లు పూర్తి ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన మాటను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ 15 రోజుల్లోనే నిలబెట్టుకున్నారు.కళాశాలకు వెళ్లే మార్గంలో ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. కళాశాల పర్యటన సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను షబ్బీర్ అలీ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ 15 రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తవడం పట్ల స్థానికులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన షబ్బీర్ అలీ వారి విద్యాభ్యాసం, కళాశాలలో అందుతున్న సౌకర్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1,100 మంది విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని షబ్బీర్ అలీ అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కళాశాలలో మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల అభివృద్ధి కోసం నూతన తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని కళాశాల నుంచి ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామని ఇచ్చిన హామీ మేరకు పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు అందించే కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్, స్టడీ మెటీరియల్, పాఠ్యపుస్తకాలు,?నోట్‌బుక్స్ వంటి అవసరాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని షబ్బీర్ అలీ సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని షబ్బీర్ అలీ అన్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, 14వ వార్డ్ కౌన్సిలర్ హర్షిత, స్థానిక కౌన్సిలర్లు ప్రియాంక సంతోష్, వనిత రామ్మోహన్, అంజాద్, వాజీద్, మజీద్, సిద్దిఖీ, గణేష్, చిట్టిబాబు, భూపతి, సత్యం, సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి?పండ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నందిపేట్ బతుకమ్మ : నందిపేట్ మండలంలోని వెల్మల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీచైర్మన్ మీసాల సుదర్శన్ వైస్ చైర్మన్ బైన చిన్నారెడ్డి నిజామాబాద్ డీసీసీ వైస్ చైర్మన్ గాధారి గోపి, గురువారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలి అనికోరారు ఈ కార్యక్రమం లో వెల్మల్ సర్పంచ్ దేవేందర్ సొసైటీ డైరెక్టర్లు విడిసి సభ్యులు కాంగ్రెస్పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రం ప్రారంభం..



ఇందల్వాయి ,బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను గురువారం ఏపీఎం సువర్ణ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులు ధాన్యం విక్రహించుకోవాలని ఆమె ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు, మండలంలోని హంసన్పల్లి, వెంగలపాడు ,(పాటి తండా), జీకే తండా తదితర గ్రామాలలో గురువారం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం సువర్ణ చేతుల మీదుగా ప్రారంభించారు, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఈ సందర్భంగా ఆమె హితవు పలికారు, కార్యక్రమంలో పాటీ తండా సర్పంచ్ మేన గంగాధర్, జీకే తండ సర్పంచ్ శిరీష మైపాల్ నాయక్, హంసన్పల్లి సర్పంచ్ తోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## బీజేపీ పార్టీ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



రుద్రూర్, బతుకమ్మ :భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రుద్రూర్ మండల నూతన కార్యవర్గాన్ని మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ అధ్యక్షతన నియమించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గౌటి కళ్యాణి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఓదెల సతీష్ పవార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎర్రోళ్ల గంగాధర్, యువ మోర్చా మండల అధ్యక్షులు రేపల్లి సాయిప్రసాద్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బేగరి సాయికుమార్, మండల ఉపాధ్యక్షులు ఎం.వి. కృష్ణంరాజు, గుడిసే ప్రభాకర్, కొండలవాడి సాయిలు, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆశం రాములు, మండల కార్యదర్శులు ఎర్రోళ్ల శంకర్, బేగరి శివప్రసాద్, జీలకర్ర విజయ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు హరికృష్ణ మాట్లాడుతూ.. అందరూ పార్టీ బలోపేతానికి, పటిష్టతకు కృషి చేయాలని, పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల బాగోగులు చూస్తుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోజగొండ అనిల్, నాయకులు కటికె రాంరాజ్, కుర్లెపు గంగాధర్, గణేష్, వెంకటేష్ తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బట్టపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల అందజేత

### సర్పంచ్ భూషణవేణి ప్రవీణ్ యాదవ్

ఏర్గట్ల,బతుకమ్మ: మండలం బట్టపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను బట్టపూర్ గ్రామ సర్పంచ్ భూషణ వేణి ప్రవీణ్ యాదవ్,ఉప సర్పంచ్ మూడ్ దయానంద్,అందజేశారు. ఇట్టి సంద ర్భంలో గ్రామ సర్పంచ్ భూషణవేణి ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ బట్టపూర్ గ్రామంలో లబ్ధిదారులైన 8 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూ షణవేణి ప్రవీణ్ యాదవ్,ఉప సర్పంచ్ మూడ్ దయానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి కైలాస్,గోల్కొండ మల్లేష్ యాదవ్, కూతురు జితేందర్,భూక్య నందు, షేక్ కరీం,పంచాయితీ కార్యదర్శి వనిత,కారో బార్ శంకర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### చిమ్రాజ్ పల్లి సొసైటీ ఆధ్వర్యంలో

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నందిపేట్ బతుకమ్మ :నందిపేట్ మండలంలోని చిమ్రాజ్ పల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ వైస్ చైర్మన్ తెలు నర్సయ్య సెక్రటరీ నారాయణ లు గురువారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా ర ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్లారం గ్రామ మాజీ సర్పంచ్ అర్జున్ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు శ్రీ గీతా కాన్వెంట్ విద్యార్థుల ఎంపిక




నందిపేట్ బతుకమ్మ:రాష్ట్రస్థాయి జూనియర్, సీనియర్ ఖో--ఖో పోటీలకు నందిపేట్ మండల కేంద్రంలోని శ్రీ గీతా కాన్వెంట్ హై స్కూల్ కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు.అక్టోబర్ 15 నుంచి 17వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జూనియర్ ఖో--ఖో పోటీలకు, అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు నల్గొండ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీనియర్ ఖో--ఖో పోటీలకు పాఠశాలకు చెందిన పి. నందిత, ఎం. నిహారిక, జె. ప్రేమలత, ఎం. అక్షర, కె. దీక్షిత్ లు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు, నందిపేట్ మండలానికి గౌరవం తీసుకొచ్చిన విద్యార్థులను నందిపేట్ మండల విద్యాశాఖ అధికారి శ్రీ అవధూత గంగాధర్ శాలువాలతో సత్కరించిఅభినందించారు.రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కానూరి గంగాసాగర్, డైరెక్టర్ కానూరి శోభ, ప్రధానోపాధ్యాయులు చెలిమెల గంగా భూషణ్, వ్యాయామ ఉపాధ్యాయులు జి. ముత్యం, ఎం. సుమలత పాల్గొని వారిని అభినందించారు.

## బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలికి జిల్లా అధ్యక్షుడి పరామర్శ..

భిక్కనూరు,బతుకమ్మ : బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పావని మోహన్ రెడ్డి అత్తమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్ మోహన్ గురువారం ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బిజెపి నాయకులు మీసాల ప్రవీణ్ గౌడ్, చిన్నప్ప గారి బాల్రెడ్డి, తిరుమలేష్, నీలచంద్రం, పలువురు పాల్గొన్నారు.



## ఉత్తమ రైతుగా ధనుంజయరెడ్డి




ఇందూర్, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలో తారక్ రామానగర్ కు చెందిన కోడూరి ధనుంజయరెడ్డికి ఉత్తమ రైతు అవార్డు ప్రధానం చేశారు. తాటి మణెమ్మ, రాములు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధనుంజయరెడ్డికి ఉత్తమ రైతు అవార్డును జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి నిలీమా, నగర మేయర్ ఉమారాణిలు బహుకరించారు. నగరంలోని కేసీఆర్ నగర్ లో గల కళ్యాణమండపంలో జరిగిన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో ఉత్తమ రైతు అవార్డును అందజేశారు. ధనుంజయరెడ్డి వ్యవసాయంలో ఆధునిక పద్ధతిలో సేంద్రియ ఎరువులతో వరి పండించంలో పేరుగడించారు. ఆయనకు అవార్డు బహుకరించిన నిర్వాహకులు ఫౌండేషన్ చైర్మన్ వీరేశం, వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కార్యదర్శి సత్యనారాయణలకు ధన్యవాదాలు తెలిపారు.



## రైతు రాజు కావాలి

### మహిళలు అభివృద్ధి చెందాలి



వేల్పూర్, బతుకమ్మ ఆరుగాలం కష్టపడి పండించిన రైతు మద్దతు ధరతో రాజు కావాలని అలాగే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసిన మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రామన్నపేట్ సర్పంచ్ బేల్దారి నవీన్ అన్నారు. గురువారం రామన్నపేట గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు.రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి, శు భ్రపరచి బాగా ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2461 మద్దతు ధర సాధారణ రకం పరిధాన్యానికి రూ. 2441 మద్దతు ధర అందించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, శోభన్, మహేష్, శ్రీనివాస్ గౌడ్, వీ వో ఏ మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్స్ సొసైటీ కోశాధికారిగా రెంజర్ల సురేష్



నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా అడ్వకేట్స్ సహకార పరపతి సొసైటీ లిమిటెడ్ కోశాధికారిగా న్యాయవాది రెంజర్ల సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సొసైటీ అధ్యక్షుడు చింతకుంట సాయరెడ్డి తెలిపారు.గురువారం జిల్లా కోర్టు సముదాయంలో గల సొసైటీ కార్యాలయంలో తనతో పాటు సొసైటీ కార్యదర్శి పడిగల వెంకటేశ్వర్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నర్సారెడ్డి, బిర్లా రామరావు,నిర్మల్కర్ సంతోష్,శ్రీనివాస్ గౌడ్,దిలీప్,వెంకట రమణ గౌడ్,కృష్ణ గోపాల్ రావు, విప్లవ్ కిరణ్, రవీందర్ పాల్గొన్నారని తెలిపారు.సమావేశంలో డైరెక్టర్స్ చర్చించి తీర్మానం చేసి ఏకగ్రీవ ఆమోదంతో సురేష్ ను కోశాధికారి పదవికి ఎన్నుకున్నట్లు సాయరెడ్డి వివరించారు. ఈ సందర్భంగా రెంజర్ల సురేష్ మాట్లాడుతు తనను కోశాధికారిగా ఎన్నుకున్న సోసైటీ డైరెక్టర్స్ కు, న్యాయవాదులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. సోసైటీ ఆర్థిక అభివృద్ధి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## అనుమతులు లేకుండా హాస్టళ్లు నిర్మిస్తున్న

# కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### డీఈవోకు విద్యార్థి సంఘాల ఫిర్యాదు

కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా పాఠశాలలు, వసతి గృహాలు నడుపుతూ విద్యను వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఏఐఎస్ఏ, ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సేవ విద్యార్థి సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా నిబంధన విరుద్ధంగా, అనుమతులు లేకుండా వసతి గృహాల ఏర్పాటు చేసుకొని గవర్నిగ్ బాడీ లేకుండానే 80 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తూ పాఠశాలల్లోని పుస్తకాలు, డ్రెస్సులు, ఇతర సామాగ్రిని అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. పాఠశాల



అనుమతులు లేకుండా నడుపుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం ఫిజుల వివరాలు, ఆడిట్ లెక్కలు, టీచర్ అర్హతలు పాఠశాల నోటీసు బోర్డులో ఏర్పాటు చేయాలని చెప్పిన కూడా పాఠశాల యజమాన్యులు ఏర్పాటు చేయకుండా విద్యార్థులకు తల్లిదండ్రులకు మోసం చేస్తున్నారన్నారు. పాఠశాలలో డబ్బే లక్ష్యంగా చేసుకొని కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థలు కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారు. విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా నాణ్యమైన విద్యను అందించకుండా పాఠశాలలు నడుపుతున్నారన్నారు.కావున విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాలలను తనిఖీ చేసి వసతి గృహాలు నడుపుతున్న పాఠశాల పై చర్యలు తీసుకొని ప్రభుత్వం చెప్పిన ఆడిట్ లెక్కలు, ఫీజు వివరాలు ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ముదం అరుణ్ కుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### సింగిల్ విండో చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామ సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించడం జరుగుతుందని ఇందల్వాయి సింగిల్ విండో చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి తెలిపారు, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల ద్వారానే వరి ధాన్యం విక్రయించుకోవాలని ఆయన సూచించారు, దళారులను నమ్మి ఎక్కువగా ధరకు ధాన్యం వికయించుకోవాలని దురాశకు వెళ్లి మోసపోవద్దని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఏర్పాటు చేయడం కొనుగోలు కేంద్రాలు ద్వారానే వరి ధాన్యం విక్రయించుకోవాలన్నారు, ఆయన వెంట ఇందల్వాయి సింగిల్ విండో వైస్ చైర్మన్ మారుతి నాయక్, డైరెక్టర్లు మల్లారెడ్డి, నామాల గంగాధర్, రామ్ రెడ్డి, మల్లారెడ్డి, రాజేశ్వరి, సీఈఓ శ్రీకాంత్, సిబ్బంది కిషన్ తదితరులు ఉన్నారు

# కో పైలట్ కుట్రను అడ్డుకున్న పైలట్

### 180మంది ప్రయాణికుల సురక్షితం

వెబ్ డెస్క్, బతుకమ్మ :ఫ్లై దుబాయ్ విమానాన్ని ఒక సహ పైలెట్ కుట్రతో కూల్చివేయాలన్న ప్రయత్నాన్ని వమ్ము చేసి 180 మంది ప్రయాణికులను సురక్షితంగా భూమికి చేర్చిన భారతీయ పైలెట్ మచ్చర్ ను ఆకాశవీరుడు గా కీర్తిస్తున్నారు. అమెరికా లోని ప్రముఖ పత్రికలు , చానల్స్ మచర్ ను హీరో ఆఫ్ ది స్కై అంటూ పొగుడుతూ వార్తలు ప్రసారం చేస్తున్నారు. విమానాన్ని కూల్చేయాలని ప్రయత్నం చేసిన తన సహ పైలెట్ తనను కత్తితో పొడిచినా ,అతడిని ఓపిగ్గా కంట్రోల్ చేసుకుంటూ, అదుపులో పెట్టుకుని విమానాన్ని క్షేమంగా సౌదీ అరేబియాలో దించేసిన వీరుడు మచ్చర్ భారతీయుడే. గతంలో స్పైస్ జెట్ విమానాల్లో పదేళ్లు పైలెట్.గా పనిచేశారు . నాలుగేళ్ల క్రితం ఫ్లైదుబాయిలో చేరారు. కాక్ పిట్ లో జరుగుతున్న గొడవ వల్ల ఒక పైలెట్ చేసిన విద్రోహ చర్య వల్ల విమానం అకస్మాత్తుగా 1700 అడుగులకు దిగిపోవడంతో కలిగిన భయంతో ప్రయాణికులు భయపడిపోయారు. అయినా విమానాన్ని మరో పైలెట్ సాయంతో కంట్రోల్ చేసి తనకు కత్తి గాయమైనా సరే పొడిచిన పైలెట్ ను అదుపులో ఉంచుకుంటు క్షేమంగా అందరిని దించేశాడు. ఫ్లైట్లో 180 మంది ప్రయాణికులలో వందమంది ఇజ్రాయిల్ దేశస్తులు. సౌదీ అరేబియాలో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ కొనసాగుతోంది.ఇజ్రాయిల్ ప్రధానమంత్రి కూడా మచ్చర్ ను హీరోగా అభినందించాడు. భారతదేశానికే గర్వకారణమైన వ్యక్తి అని కీర్తించారు...



## నిజామాబాద్ 108 ప్రోగ్రాం మేనేజర్‌గా సంపత్

### బదిలీపై వెళ్తున్న జనార్ధన్‌కు ఘన వీడ్కోలు



కామారెడ్డి, బతుకమ్మ : నిజామాబాద్ 108 ప్రోగ్రాం మేనేజర్ గా సంపత్ నియమితులయ్యారు. నిజామాబాద్ మేనేజర్ గా ఉన్న జనార్ధన్ మంచిర్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. గత 10 నెలలుగా ఉమ్మడి నిజామాబాద్ క్లస్టర్ పరిధిలో కామారెడ్డి జిల్లాల 108,102,1962సేవలకు ప్రోగ్రాం మేనేజర్గా సేవలందించి, తాజాగా మంచిర్యాల జిల్లా ప్రోగ్రాం మేనేజర్గా బదిలీపై వెళ్తున్న జనార్దన్ కు కామారెడ్డి జిల్లా 108,102,1962 ఉద్యోగులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. గురువారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఉమ్మడి నిజామాబాద్ క్లస్టర్ పరిధిలో కామారెడ్డి, నిర్మల్ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్గా బదిలీపై వచ్చిన సంపత్ కు ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 108 అత్యవసర సేవలను సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రోగ్రాం మేనేజర్ల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గడిచిన నెలలో ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ సారథ్యంలో మన కామారెడ్డి జిల్లా అత్యవసర సేవల్లో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్రం లో మొదటి స్థానంలో ఉండటం చాలా గర్వకారణమన్నారు. అదేవిధంగా ఉద్యోగులకు స్నేహపూర్వక వాతావరణం అందించి నిరంతరం వారి సంక్షేమం కోసం చాలా కృషి చేయడం జరిగిందన్నారు. బదిలీపై వెళ్తున్న జనార్ధన్‌కు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించనున్న సంపత్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి, 102,1962 పైలెట్లు, ఈఎంటీలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పోచారం

బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ సొసైటీ పరిధిలోని కొల్లూరు గ్రామంలో, బుడ్మి సొసైటీ పరిధిలోని తాడకోల్ గ్రామాలలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో యాసంగి వరి ధాన్యం కోతలు ఇతర జిల్లాలతో పోలిస్తే ముందుగానే ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 ప్రోత్సాహక బోనస్



అందించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏ-గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాలుకు రూ.2461, కామన్ గ్రేడ్ ధాన్యాన్ని రూ.2441 చొప్పున కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి, పొల్లు లేకుండా, తేమ శాతం 17 శాతంలోపు



ఉండేలా సిద్ధం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. తద్వారా ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఒక్క 112 కాల్ .... ఒక ప్రాణానికి రక్షణ

పిట్లం, బతుకమ్మ : కామారెడ్డి జిల్లాలో ఓ వ్యక్తి వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేయగా పోలీసులు సకాలంలో స్పందించి అతనిని కాపాడారని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. పిట్లం మండలం చిన్నకోడబల్లిలో ఒక సమస్యపై ఓ వ్యక్తి మనస్థాపంతో వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి ఆత్మహత్యకు యత్నించాడు. స్థానికులు 112కు సమాచారం అందించారు. పోలీసు కంట్రోల్ రూం ద్వారా సమాచారం అందుకున్న వెంటనే పిట్లం పోలీసులు క్షణాల్లో చేరుకుని ఆ వ్యక్తిని సురక్షితంగా కిందకు దించారు.అనంతరం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆపదలో ప్రజలకు అండగా కామారెడ్డి పోలీసులు ఎల్లప్పుడు ఉంటారని ఎస్పీ తెలిపారు.



# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.2 కోట్ల విరాళం

### ఎంవైకె లాటిక్రేట్ సంస్థ కృతజ్ఞతలు తెలిపిన డీజీపీ

హైదరాబాద్, బతుకమ్మ: యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ అకాడమిక్ బ్లాక్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధులు రూ. 2కోట్లను ఎంవైకె లాటిక్రేట్ సంస్థ అందజేసింది. గురువారం రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ ను కలిసి రూ.2 కోట్ల సీఎస్ఆర్ నిధులకు సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి.ఆనంద్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ సిబ్బంది పిల్లలతో పాటు సాధారణ పౌరుల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటువంటి సంస్థలు అందించే సహకారం వైఐపీఎస్ లో మెరుగైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి, విద్యార్థులకు ఎన్నో సంవత్సరాల పాటు ఉపయోగపడే సౌకర్యాలను కల్పించడానికి తమ ప్రయత్నాలకు ఎంతో విలువైన తోడ్పాటును అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సీఎస్ఆర్ ఫండ్ ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు దోహదపడుతుందని డీజీపీ తెలిపారు. ఎంవైకె లాటిక్రేట్?మేనేజింగ్ డైరెక్టర్ మురళీ యాదమా, వారి బృందానికి ఈ కార్యక్రమంలో భాగస్వాములైనందుకు డీజీపీ కృతజ్ఞతలు తెలిపారు. యంగ్ ఇండియా?ద్వారా ప్రయోజనం పొందే విద్యార్థులకు వారి ఈ సహకారం చిరకాలం గుర్తుండిపోయే విలువైన మద్దతుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

